**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 14.03.2025** **సమయం:13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. దక్షిణాది నుంచి కేంద్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి డీ-లిమిటేషన్ కు వ్యతిరేకంగా గళమెత్తాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
2. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయ భూములను ఆక్రమించినట్టు జరుగుతున్న ప్రచారాన్ని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఖండించింది.
3. రంగుల పండుగ హోళిని రాష్ట్రమంతటా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.
4. రాష్ట్రంలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి.

........................................................

**రేవంత్ రెడ్డి**

డీ లిమిటేషన్ పేరుతో కేంద్రం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ శక్తిని కుదించే కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. డీలిమిటేషన్ దక్షిణాది ప్రజల ప్రాథమిక హక్కులను ప్రభావితం చేస్తున్నందున దాని గురించి కేంద్ర క్యాబినెట్ లో ప్రస్తావించాల్సిన బాధ్యత రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై ఉందని ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో అన్నారు. దక్షిణాది నుంచి కేంద్ర క్యాబినెట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి ప్రజల హక్కులకోసం పోరాడాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తరాదికంటే దక్షిణాది నుంచే కేంద్రానికి ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నా, దక్షిణాది ప్రజలు బి జె పి కి ఎదగడానికి అవకాశం కల్పించడంలేదన్న అక్కసుతోనే డీలిమిటేషన్ పేరుతో కక్ష సాధించాలని చూస్తున్నారని, దక్షిణాది అవకాశాలను

అరికట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్వహిస్తున్న సమావేశానికి పార్టీలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అందరూ రావాలని, 2029 ఎన్నికల్లోపు జరగబోయే అన్ని పరిణామాలనూ ఎదుర్కోవడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ఇందులో నిర్ణయిస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

(DESK)

**బి ఆర్ ఎస్**

జనాభా ఆధారంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. కేంద్రం సూచన మేరకు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించాలనుకోవడం సరికాదని ఆయన అన్నారు. డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడితే తప్పకుండా న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష సమావేశానికి బి ఆర్ ఎస్ తరఫున హాజరై వాదనను బలంగా వినిపిస్తామని తారక రామారావు చెప్పారు.

(DESK)

**హోలీ- జిల్లాలు**

కరీంనగర్ జిల్లా కేంద్రం లోని పార్లమెంట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హోలీ వేడుకలలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. బిజేపి కార్యకర్తలు కలిసికట్టుగా ఉండాలని కోరారు.

BYTE

మంచిర్యాల జిల్లాలో ని ఆదివాసీ గ్రామాల్లో కామదహన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు తమ సంప్రదాయ రంగులైన మోదుగు పూలతో

రంగులు తయారు చేసి, అందులో బూడిదను కలిపి సంబురాలు చేసుకున్నారు. హోళీ పండుగను జగిత్యాల జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. రాత్రి భోగి మంటలు వేసి హోళికా రాక్షసి బాధ తొలగిందని నృత్యాలు చేసారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా హోలీ వేడుకలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండలాల్లోని గ్రామాలలో ఉదయం నుండి చిన్న, పెద్ద తేడా లేకుండా రకరకాల రంగులు చల్లుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలు, కేరింతల నడుమ యువతీ యువకులు, పిల్లలు హోలీ పండుగను జరుపుకున్నారు. జిల్లాలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల్లో స్వామివారి కల్యాణాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ,జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హోలీ వేడుకలలో పాల్గొన్నారు. హోలీ పండుగ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా లో చిన్నారులు, యువతి యువకులు, పెద్దలు, వృద్ధులు కలిసి కులమతాలకు అతీతంగా హోలీ వేడుకలో పాల్గొని రంగులు పూసుకొని డీజే పాటలతో నృత్యాలు చేస్తూ హోలీ ప్రత్యేకతను చాటారు. జిల్లాలో పలుచోట్ల కాముని దహనం నిర్వహించారు.

నల్గొండ జిల్లాలో ప్రజలు రసాయనాలు లేని రంగులతో హోలీ జరుపుకున్నారు. ఇలా జిల్లా కలెక్టర్ త్రిపాఠి యస్ పి శరత్ చంద్ర పవార్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

పిటిసి- కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్లా , ఆసిఫాబాబాద్, మంచిర్యాల, నల్గొండ

**మహిళా డెయిరీ :**

హనుమకొండ జిల్లాలో పూర్తిగా మహిళలు నిర్వహిస్తున్న ములకనూరు మహిళా సహకార డెయిరీ విజయ పథంలో దూసుకుపోతుంది. 187 వేల కోట్ల రూపాయల వ్యాపారంతో రాష్ట్రపతి అవార్డు తో పాటు పలు అవార్డులను దక్కించుకున్న ఈ డెయిరీ నిర్వహణ పై ప్రెసిడెంట్ ధన శ్రీ ఆకాశవాణి తో మాట్లాడుతూ....

బైట్ ................

పిటిసి

బ్రేక్

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**భద్రాచలం**

భద్రాచలం పుణ్యక్షేత్రంలో వచ్చే నెల 6 న జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి సంబంధించిన క్రతువులను ఈరోజు ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా మొదలుపెట్టారు. పసుపు దంచడం, తలంబ్రాలు కలపడం, వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలను సమర్పించేందుకు భక్తులు అధిక సంఖ్యలో భద్రాచలం చేరుకున్నారు. ఏప్రిల్ 6న జరిగే స్వామి వారి కళ్యాణం, 7న జరగనున్న మహా పట్టాభిషేకం ఉత్సవాలకు సంబంధించిన టికెట్లను ఇప్పటికే ఆన్లైన్ లో ఉంచినట్టు కార్యనిర్వహణాధికారి రమాదేవి ఆకాశవాణికి చెప్పారు.

BYTE (PTC-BKGM)

**టీజీఐఐసీ**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ఆక్రమించలేదని, హద్దులను మార్చలేదని టీజీఐఐసీ స్పష్టం చేసింది. ప్రతిపాదిత 400 ఎకరాల స్థలంలో గుట్టల ను ధ్వంసం చేయలేదని ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబరు 25లో ఉన్న 400 ఎకరాలు ప్రభుత్వ భూమి అని స్పష్టంచేసింది.

(DESK)

**రాళ్లవాగు**

మంచిర్యాల పట్టణంలోని రాళ్లవాగుపై మరో వంతెన నిర్మాణానికి భూసార పరీక్ష పనులను ప్రారంభించారు. 130 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఇప్పటివరకు వర్ష కాలం లో వాగు ఉప్పొంగి ప్రవహించే సమయంలో రంగంపేట, పవర్ సిటీ, ఆండాలమ్మ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడు వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

(PTC-MCRL)

**ఎండలు**

తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. రాష్ట్రమంతటా ఉష్ణోగ్రతలు దాదాపుగా 40 డిగ్రీలు దాటాయి. నిర్మల్ జిల్లా, లింగాపూర్ లో నిన్న 40.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మిగిలిన జిల్లాల్లో కూడా వచ్చే 4 రోజుల్లో సాధారణం కంటే 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

డెస్క్

లీడ్ హోలి :

రంగుల పండుగ హోలీని రాష్ట్రమంతటా ప్రజలు ఆనందోత్సాహలతో జరుపుకుంటున్నారు. ఉదయం నుంచే రోడ్ల పైకి చేరి రంగులు చల్లుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హైదరాబాద్ లో అపార్ట్ మెంట్లు, గేటేడ్ కమ్యూనిటీలలో ఉత్సాహంగా హోలీ జరుపుకున్నారు. పలుచోట్ల కామదహనాలు నిర్వహించారు. హోలీ సందర్భంగా హైదరాబాద్ పోలీసులు 24 గంటల పాటు పోలీసు యాక్ట్ ను అమలు చేస్తుడడంతో రహదారుల పై హోలీ వేడుకల కోలాహలం కొంత తగ్గింది. హైదరాబాద్ పాతబస్తీలో నగర పోలీస్ కమీషనర్ సిపి ఆనంద్ పర్యటించి ప్రజలతో హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కామదహనం వేడుకల్లో పాల్గొన్నారు.

డెస్క్

**కొమురం భీం**

కొమురం భీం ప్రాజెక్టు కాలువలకు మరమ్మత్తులు చేయకపోవటం వలన చివరి ఎకరం వరకు నీరు అందడం లేదని దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.దినకర్ అన్నారు. 14 వేల ఎకరాలకు సాగునీరు అందించవలసిన ప్రాజెక్టులో ప్రస్తుతం 2 వేల ఎకరాలకు కూడా సాగునీరు అందడం లేదని ఆయన ఆకాశవాణితో అన్నారు.

బైట్ ......

పిటిసి

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.